జై హనుమాన్

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ల పరిధిలో హనుమాన్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం కాలనీలు, వీధుల్లో భారీ ర్యాలీలతో 'జై శ్రీరామ్' 'జై బజరంగ్ బలీ' నినాదాలతో మార్మోగాయి. పలుచోట్ల అన్నప్రసాద వితరణ, భక్తులకు పానకం పంపిణీ చేశారు. ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తమలపాకులతో స్వామి వారిని విశేషంగా అలంకరించి తరించారు.
– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం


హెచ్‌బీకాలనీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్


చర్లపల్లిలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి


మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, రాంప్రదీప్ తదితరులు


ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి


మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి


రామంతాపూర్‌లో లక్ష తమలపాకులతో విశేష పూజ


ప్రత్యేక అలంకరణలో స్వామివారు


పీర్జాదిగూడలో వీరాంజనేయస్వామి దేవాలయంలో..


హబ్సిగూడలో బీజేపీ నేత అన్నప్రసాద వితరణ


తాళ్లబస్తీ ఆంజనేయస్వామి దేవాలయంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్


భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శ్రవణ్


ఆనంద్‌బాగ్ దేవాలయంలో


మౌలాలి డివిజన్ ఓల్డ్ సఫిల్‌గూడలో..

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్: 33/11 కేవీ నాచారం సబ్‌స్టేషన్ పరిధిలోని 11కేవీ చందమామా ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు చందమామ ప్రెస్‌లైన్, ఐడీఏ నాచారం రోడ్‌నెంబర్ 09లో విద్యుత్ సరఫరా ఉండదని నాచారం విద్యుత్ ఏఈ నాగరాజు తెలిపారు. 11కేవీ దుర్గానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నాచారం ఐడీఏ రోడ్ నెంబర్ 18లో కరెంట్‌ను నిలిపేస్తున్నట్లు ప్రకటించారు. 11కేవీ హరియణా స్టీల్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి 11.30 గంటల వరకు ఐడీఏ నాచారం 12,13,15 రోడ్‌నెంబర్లలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు కేటీఆర్ పర్యటన

గౌతమ్‌నగర్: ఈనెల 27న తేదీన వరంగల్‌లో జరిగే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని ఆదివారం మల్కాజ్‌గిరిలోని శ్రీలక్ష్మిసాయి గార్డెన్‌లో ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ హాజరవుతారని తెలిపారు.

పవర్‌బోర్‌కు మరమ్మతులు

గౌతమ్‌నగర్: గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని న్యూ మిర్యాలగూడ జాతీయ సేవా సంఘం కాలనీలో చెడిపోయిన పవర్‌బోరు పంపును మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సొంత నిధులతో మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. బి–బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, వినోద్‌యాదవ్, సంపత్‌కుమార్, శ్రీను తదితరులున్నారు.

ప్రత్యేక అలంకరణలో వెంకన్న స్వామి



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్‌లోని లక్ష్మీవేంకటేశ్వర దేవస్థానంలో స్వామివారిని శనివారం ప్రత్యేకంగా అలంకరించారు. అర్చకులు ముడుంబై వేంకటరమణాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అభివృద్ధికి అధిక ప్రాధాన్యమిస్తున్నాం


రోడ్డు పనుల శంకుస్థాపనలో కిశోర్‌గౌడ్

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యతనిస్తుందని మేడ్చల్ నియోజకవర్గ బీ – బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్ అన్నారు. బొల్లిగూడెంలోని ఎస్వైనగర్, మహాలక్ష్మీనగర్ లింక్‌రోడ్డుకు రూ.35 లక్షలతో శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలో తాగునీరు, రోడ్లు, విద్యుత్, పారిశుద్ధ్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు. మైనార్టీ అధ్యక్షుడు అక్బర్, కాలనీ అధ్యక్షుడు రూపని విష్ణు, ఎస్వైనగర్ మాజీ అధ్యక్షులు కొండల్ రావు, పడతం లోకేష్ తదితరులున్నారు.

అలరించిన కూచిపూడి ప్రదర్శన


ఉప్పల్ మినీ శిల్పారామంలో ప్రదర్శనతో కళాకారులు

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం నిర్వహించిన పలు కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. శ్రీగురు నృత్యాలయం నాట్యగురువు నల్లమోలు శ్రీలక్ష్మి శిష్యబృందంచే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. వినాయకకౌతం, పుష్పాంజలి, నటేశకౌతం, తరంగం, అన్నమాచార్య కీర్తనలు, కాలభైరవాష్టకం, తిల్లాన అంశాలను పుష్ప, ఆరోహి, అద్విక, హరిణి, జోషిత, సంహిత, కుందన, మధులిక, రియా తదితరులు ప్రదర్శించి మెప్పించారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

మేడిపల్లి: కిరణాషాపులో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చెంగిచెర్ల భగత్‌సింగ్‌నగర్‌లో నివాసం ఉంటున్న చంద్రయ్య(72)కిరాణషాప్ ముసుగులో అక్రమంగా మద్యం వ్యాపారం చేస్తున్నాడన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. తనిఖీల్లో సుమారు 5 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

ఆసుపత్రికి కూలింగ్ ఫ్రిడ్జ్ విరాళం


కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్‌ను ప్రారంభిస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

కాప్రా: ఏఎస్‌రావునగర్ డివిజన్ జమ్మిగడ్డలోని కుషాయిగూడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ కూలింగ్ వాటర్ ఫ్రిడ్జ్‌ను విరాళంగా అందజేశారు. ఆయన తల్లి జ్ఞాపకార్థం దీనిని ఇచ్చినట్లు చెప్పారు. శనివారం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రమాదేవి, మేడ్చల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్‌నాయక్, కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, కో– ఆర్డినేటర్ రాజేంద్రన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్, శ్రీకాంత్‌రెడ్డి, పెద్ది నాగరాజు, శ్రీను, తాడూరి అనిల్‌కుమార్, భద్రగామ నర్సింహ, శ్రీనివాస్, పూర్ణయాదవ్, మల్లారెడ్డి, శ్రీహరి, సత్యనారాయణ, తాడూరి ఉషారాణి, భవానీ, సునీత, సంధ్య, మాధవి, మీనా, రాణి తదితరులున్నారు.

రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ర్యాలీ



రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో పరమేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ రజిత

ఉప్పల్: డివిజన్‌లో కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ యాత్ర ర్యాలీ నిర్వహించారు. శాంతినగర్, న్యూశాంతినగర్, కాలనీల్లో జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందని, ఆరోపించారు. ఆ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. పరమేశ్వర్‌రెడ్డి బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ, జజారు జగన్నాథ్, తుమ్మల దేవిరెడ్డి, ప్రభాకర్ తదితరులున్నారు.

కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ నిరంతర పోరాటం


భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డులను అందజేస్తున్న సీఐటీయూ నేతలు

ఉప్పల్: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. ఉప్పల్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం, ఇసుక అన్‌లోడింగ్ కార్మికుల సమావేశం నిర్వహించి వారికి భవన నిర్మాణ ఇన్సూరెన్స్ కార్డులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని, రాష్ట్రంలో కార్మికశాఖ మంత్రిని నియమించాలని కోరారు. కార్మిక సంక్షేమ నిధులు దారి మళ్లకుండా భవన నిర్మాణ కార్మికులకే ఖర్చు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గంగారం పట్టాభిరామయ్య తదితరులున్నారు.

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత

తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం



మునీరాబాద్‌లో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

పోచారం: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం అన్నారు. శనివారం అన్నోజిగూడలోని ఎల్ఎన్‌కాలనీలో కాంగ్రెస్ పార్టీ పోచారం మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కొన్ని రాజకీయ పార్టీల నాయకులు రాజ్యాంగాన్ని మార్చాలనే సంకల్పంతో ఉన్నారని, అలాంటి వారి ఎత్తుగడలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్, బీ– బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్‌గౌడ్, పోచారం మున్సిపల్ మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ బాలగోని వెంకటేష్‌గౌడ్, నాయకులు గణేష్‌యాదవ్, దేవేందర్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ నేతలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ యాత్ర నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లి, మునీరాబాద్ గ్రామాల్లో పాదయాత్ర చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్ పాల్గొన్నారు. మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ అధ్యక్షుడు రవిముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు తదితరులున్నారు.

వ్యక్తిత్వ వికాసంపై శిక్షణా తరగతులు

మల్లాపూర్: పదో తరగతి పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థుల కోసం ఓక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హబ్సిగూడలోని వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల 15,16,17 తేదీల్లో వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ గంపా నాగేశ్వర్‌రావు, తన నైపుణ్య బృందంచేత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు వ్యాలీ ఓక్ ఫౌండేషన్ డైరెక్టర్లు జగన్‌మోహన్‌రావు, ప్రశాంత్ వంజరి ప్రతినిధులు ప్రకటించారు. ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ తరగతులను నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్నం భోజనం వసతి కుడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నాచారం, మల్లాపూర్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్, రామంతాపూర్, నాగోల్ సీతాఫల్‌మండి ప్రాంతాలవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం 9154365815.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



అల్వాల్: మచ్చబొల్లారం జనప్రియ వద్ద ఆర్‌యూబీ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కృషి చేశారని, స్థానికులు శనివారం ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితా అనిల్‌కిషోర్, స్థానిక నేతలు రమేష్, శోభన్‌బాబు, పవన్‌కుమార్, ప్రశాంత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సురేష్, సతీష్, తిరుపతిరావు, వెంకటేష్‌యాదవ్ తదితరులున్నారు.

కీసర వైద్యాధికారిగా డాక్టర్ మనుజరెడ్డి

కీసర: మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ మనుజరెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ వైద్యాధికారిగా పనిచేసిన సౌందర్యలత గాంధీ వైద్య కళాశాలలో పీజీ చేసేందుకు వెళ్లారు. కొన్నాళ్లు కుషాయిగూడ వైద్యాధికారిని సుప్రియ డిప్యూటేషన్‌పై పనిచేశారు. సంగారెడ్డిలో పనిచేసిన మనుజరెడ్డి ఇక్కడకు బదిలీపై వచ్చారు.

రూ.2 కోట్లతో బాక్స్‌డ్రైన్ పనులు



బాక్స్‌డ్రైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

కుషాయిగూడ: వర్షాకాలం ముంపునకు గురయ్యే ప్రాంతాల సమస్య త్వరలోనే తీరనుందని జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. చర్లపల్లి డివిజన్, శివసాయినగర్ కాలనీ నుంచి డీమార్ట్ వరకు రూ.2 కోట్ల నిధులతో చేపట్టిన బాక్స్‌డ్రైన్ పనులను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చాలా ఏళ్లుగా ఈ పరిసర కాలనీ ప్రజలు ముంపు భారిన పడుతున్న ఇబ్బందులను గమనించి అధికారులతో మాట్లాడి ప్రత్యేక నిధులను మంజూరు చేయించామన్నారు. సోమవారం నుంచి పూర్తిస్థాయిలో పనులు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలానికి పనులు పూర్తై సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్‌రెడ్డి, బత్తుల శ్రీకాంత్‌యాదవ్, గోపాల్‌యాదవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ తదితరులున్నారు.

వనజీవి రామయ్య మృతికి ఎమ్మెల్యే బండారి సంతాపం

కాప్రా: పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య తుదిశ్వాస విడవడం విచారకరమని, ఆయన మృతిపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంతాపం తెలిపారు. ప్రకృతి ప్రేమికుడు, కోటికిపైగా మొక్కలు నాటి వనాన్ని ఇంటిపేరుగా మార్చుకున్న దరిపల్లి రామయ్య తన జీవితాన్ని చెట్లునాటి, వాటిని కాపాడేందుకు అంకితం చేశారన్నారు. భావితరాల ప్రాణవాయువు కోసం మొక్కల పెంపకమే అవసరమని ఊరూరా ప్రచారం చేస్తూ ఖాళీ స్థలం కనపడిన చోటల్లా మొక్కలు నాటిన వనజీవి రామయ్య అసలైన పర్యావరణ యోధుడని కొనియాడారు. ఆయన శ్రమ, త్యాగంతో ఎన్నో వేల ఎకరాలు అడవులుగా పునరుద్ధరించబడ్డాయన్నారు. పద్మశ్రీ అనేది ఆయన సేవలకు గుర్తింపు మాత్రమేనని, కానీ రామయ్య చూపించిన మార్గం ఎన్నో తరాలకు ప్రేరణగా నిలుస్తుందన్నారు. మనమంతా వనజీవి రామయ్య చూపించిన మార్గాన్ని అనుసరిస్తేనే ఆయనకు నిజమైన నివాళి అవుతుందన్నారు.

జార్జిరెడ్డి వర్ధంతి సభల పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పీడీఎస్‌యూ నేత తీగల శ్యామ్

కాప్రా: రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 14 వరకు నిర్వహించే ఉస్మానియా అరుణతార యువ మేధావి జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తీగల శ్యామ్ కోరారు. శనివారం వంపుగూడలోని ప్రభుత్వ బాలుర హాస్టల్‌లో జార్జిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, వర్ధంతి సభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్యామ్ మాట్లాడుతూ.. 1970వ దశకంలో ఉస్మానియాలో ఉన్న అసమానతలు, దోపిడీ పీడనలను పారద్రోలి, కులమతాలు లేని నవసమాజ స్థాపనే ధ్యేయంగా శాస్త్రీయ విద్యావిధానమే లక్ష్యంగా పీడీఎస్ అనే విద్యార్థి సంఘాన్ని స్థాపించాడని కొనియాడారు. ఆయన హత్య అనంతరం పీడీఎస్‌ను పీడీఎస్‌యూగా మార్చి ఎన్నో విద్యార్థి ఉద్యమాలు చేశారని తెలిపారు. జార్జిరెడ్డి స్ఫూర్తితో పోరాడాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. ప్రణయ్, మహేందర్, విజయ్, గణేష్, శివ, బాలు, అరుణ్ తదితరులున్నారు.

బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే బండారి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: 27న వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్‌ఎస్ నేతలకు పిలుపునిచ్చారు. శనివారం మల్లాపూర్ వీఎన్‌ఆర్ గార్డెన్‌లో ఉప్పల్ నియోజకవర్గ రజతోత్సవ సన్నాహక సమావేశానికి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా.. దీనికి సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. సభకు ఉప్పల్ నియోజకవర్గం నుంచి వేలాది మందితో వెళ్లి సభను విజయవంతం చేద్దామన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు శాంతిసాయిజెన్‌శేఖర్, ప్రభుదాస్, బన్నాల గీతాప్రవీణ్‌ముదిరాజ్, సింగిరెడ్డి శిరీషాసోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ అధ్యక్షులు, మహిళలు, బీఆర్‌ఎస్ నేతలు తదితరులున్నారు.

చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరణ..

ఉప్పల్: బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కాలేరు జై నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డిలు హాజరై 'చలో వరంగల్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్ అభిమానులు, కార్యకర్తలు, నాయకులంతా కలిసి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పసుల ప్రభాకర్, డా.చారి, నరేందర్, రాజు, కైలాసపతిగౌడ్, మహిళలు పాల్గొన్నారు.

